75

Engg. | Tariff | Law | Adm | IT | CA | EAS | R.O.

For Perusal

Secretary

MIT

MIF

Chairman

# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్

డోర్ నెం. 11-4-660, 5వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, లక్డి-కా-పూల్, హైదరాబాద్ -500 004

హైదరాబాద్ గారి ముందు

ఫైల్ నెం:

కేసు నెం:

గౌరవ కమిషన్ గారి ముందు 2015-16కి సంబంధించిన టారీఫ్ రేట్లపైన, విద్యుత్ సరఫరా పైన గల అభ్యంతరాలను తెలియజేయుటకు దిన పత్రికల ద్వారా అభ్యంతరాలను తెలుపుటకు ప్రకటన జారీ చేశారు.

నేను,బొంతల చంద్రారెడ్డి, తండ్రి యల్లారెడ్డి, ఇంటి నెం. 1-1-9/10, ఆర్టీసి క్రాస్‌రోడ్స్, జవాహర్‌నగర్, హైదరాబాద్ - 500 020. గౌరవ కమీషన్ ముందు కొన్ని ప్రస్తావనలను మరియు సూచనలను తమరి దృష్టికి తెస్తున్నాను.

ఈ సూచనలతో పాటు, బహిరంగ విచారణకు నన్ను ఆహ్వానించవలసిందిగా కోరుతున్నాను.

TSERC, HYDERABAD
INWARD
5 MAR 2015
No. 423 Signature

ఇట్లు

తమ విదేయుడు

బొంతల చంద్రారెడ్డి

కార్యదర్శి, తెలంగాణ రైతుసంఘం

సెల్ నెం. 9490098005

ఫాక్స్ : 040-27646580

తేది: 05.03.2015

హైదరాబాద్.

# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్

డోర్ నెం. 11-4-660, 5వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, లక్డీ-కా-పూల్, హైదరాబాద్ -500 004

హైదరాబాద్ గారి ముందు

ఫైల్ నెం:

కేసు నెం:

## అ ఫి డ వి ట్

1. చీఫ్ జనరల్ మేనేజర్, తెలంగాణట్రాన్స్‌కో, రూమ్‌నెం. 445, 4వ అంతస్తు, విద్యుత్ సౌదా, హైదరాబాద్ -500082.

మరియు

1. చీఫ్ జనరల్ మేనేజర్ కమర్షియల్, తెలంగాణసిపిడిసిఎల్ కార్పొరేట్ ఆఫీస్, 2వ అంతస్తు మింట్ కాంపౌండ్, హైదరాబాదు. -500063.
2. చీఫ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్టు) అండ్ ఆర్.ఎ.సి తెలంగాణఎన్‌పిడిసిఎల్ కార్పొరేట్ ఆఫీస్, ఇంటినెం. 2-5-31/2, విద్యుత్ భవన్, నక్కలగుట్ట, హన్మకొండ, వరంగల్ జిల్లా -506001.

నేను,బొంతల చంద్రారెడ్డి, తండ్రి యల్లారెడ్డి, ఇంటి నెం. 1-1-9/10, ఆర్టీసి క్రాస్‌రోడ్స్, జవాహర్‌నగర్, హైదరాబాద్ - 500 020. గౌరవ కమిషన్ ముందు కొన్ని ప్రస్తావనలను మరియు సూచనలను తమరి దృష్టికి తెస్తున్నాను. బహిరంగ విచారణలో వీటికి అవకాశం కల్పించాలని, ప్రత్యక్షంగా పాల్గొనుటకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

ఇట్లు

తమ విదేయుడు

B. Ch

(బొంతల చంద్రారెడ్డి)

కార్యదర్శి, తెలంగాణ రైతుసంఘం

సెల్ నెం. 9490098005

ఫాక్స్ : 040-27646580

తేది: 05.03.2015

హైదరాబాద్.

# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్

డోర్ నెం. 11-4-660, 5వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, లక్డి-కా-పూల్, హైదరాబాద్ -500 004

హైదరాబాద్ గారి ముందు

ఫైల్ నెం:

కేసు నెం:

ప్రస్తావన అంశాలు :

1. విద్యుత్ సరఫరా నిర్ణీత సమయం ప్రకారం సరఫరా కాకపోవడం.
2. డిస్కాంల నిర్లక్ష్యం వలన ట్రాన్స్‌ఫార్మర్లు మరియు పంపుసెట్లు కాలిపోవడం.
3. ట్రాన్స్ మిషన్ - కాలం గతించిన కండెక్టర్‌తో విద్యుత్ సరఫరా చేయడం వల్ల వస్తున్న నష్టాలు
4. డిస్కాంలలో- ట్రాన్స్‌కోలో ఖాళీలను భర్తీచేయకపోవడం వల్ల సరఫరా నష్టాలు పెరుగుట.
5. రాష్ట్ర విభజన ఒప్పందాల అమలు కాకపోవడం వలన విద్యుత్ కొరత గురించి
6. పంపుసెట్ల కింద వేసిన పంటల నష్టపరిహారం చెల్లించుట గురించి.
7. పంపుసెట్లకు ట్రాన్స్‌ఫార్మర్‌లకు కెపాసిటర్స్ బిగించక పోవటం
8. విద్యుత్ షాక్‌వలన మరణించిన వారికి పరిహారం చెల్లించకపోవటం.

పై అంశాలకు సంబంధించిన వివరాలు ఈ దిగువ ఇస్తున్నాం. వీటిని పరిశీలించి అమలు జరుపుటకు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను ఆదేశించవలసిందిగా గౌరవ కమిషన్‌ను కోరుతున్నాను.

**1. విద్యుత్ సరఫరా నిర్ణీత సమయం ప్రకారం సరఫరా కాకపోవడం.**

రెగ్యులేటరీ కమీషన్ నిర్ణయించిన విధంగా పంపుసెట్ల కు విద్యుత్ సరఫరా కావడం లేదు. అందువల్ల కరెంటు ఎపుడు వస్తుందో ఎపుడు పోతుందో తెలియదు. సబ్ స్టేషన్‌ల వారీగా కాల నిర్ణయపట్టిక లేదు. నిజామాబాద్, మెదక్, వరంగల్ జిల్లాలలో వేలాది ఎకరాల పంటలు పంపుసెట్ల కింద ఎండిపోయి రైతాంగం రుణగ్రస్తులయ్యారు. రుణం పెరగటం వల్ల వారే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ముందు విద్యుత్ సరఫరా కొరతను ప్రచారం చేయనందున రైతులు పాత పద్దతిలోనే పంటలు వేశారు.

రాష్ట్రంలో 40లక్షల ఎకరాలు పంపుసెట్ల కింద సాగుచేయాల్సిఉండగా 7-8 లక్షల ఎకరాలు మాత్రమే సాగయ్యింది. అది కూడా దిగుబడులు తగ్గాయి.

**2. డిస్కాంల నిర్లక్ష్యం వలన ట్రాన్స్‌ఫార్మర్లు మరియు పంపుసెట్లు కాలిపోవడం.**

డిస్కాంలు ట్రాన్స్‌పార్మర్‌ల నిర్వహణను నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఎబి స్విచ్‌లు ఉండవు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ గడ్డి, గాదం పెరిగి ఉంటుంది. ఎర్తింగ్ ఉండదు. వీటి ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వాటి ఫలితంగా పంపుసెట్లు కాలిపోతున్నాయి. వేల రూపాయలు వ్యయం చేసి తిరిగి పంపుసెట్‌లు బాగుచేయించుకోవడం చేతకాక పంటనే వదిలి వేస్తున్నారు.

**3. ట్రాన్స్ మిషన్ - కాలం గతించిన కండెక్టర్‌తో విద్యుత్ సరఫరా చేయడం వల్ల వస్తున్న నష్టాలు**

ట్రాన్స్ మిషన్ కండెక్టర్‌లు 30-35 సంవత్సరాల క్రితం వేసిన వాటితోనే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఫలితంగా సరఫరా నష్టాలు ఎక్కువగా ఉంటున్నాయి. చాలా పంపుసెట్లకు 5-6 పోల్స్ దూరం సర్వీస్ వైరుతో రైతులకు కనెక్షన్లు ఇచ్చారు. దీనివల్ల లో ఓల్టేజ్ సమస్య వస్తున్నది. 20 సంవత్సరాలు కాలం గతించినా కండెక్టర్‌ను మార్చుదానికి దెబ్బతిన్న స్తంబాలను తిరిగి కొత్తవి వేయడానికి రెగ్యులేరీ కమీషన్ ఆదేశాలు ఇవ్వాలి.

**4. డిస్కాంలలో- ట్రాన్స్‌కోలో ఖాళీలను భర్తీచేయకపోవడం వల్ల సరఫరా నష్టాలు పెరుగుట.**

డిస్కాంలలో, ట్రాన్స్‌కోలలో లైన్ మెన్‌లతో పాటు ఇతర సిబ్బంది కాళీలు కొనసాగిస్తున్నారు. నిర్ణీత ఉద్యోగాలు భర్తీచేస్తే

తమకు ఆధాయం తగ్గుతుందన్న కారణంగా సంవత్సరాల తరబడి ఉద్యోగాలు భర్తీచేయకుండా

ఫలితంగా వినియోగధారులకు సరఫరా లోపాలను సరిదిద్దడానికి సిబ్బంది సహాయంలేరు. అందువల్ల వారే స్వంత

రిపేర్లు చేసుకోవడం వల్ల విద్యుత్ షాక్‌కు గురై మరణిస్తున్నారు. ఇలా మరణించిన వారి తప్పిదాన్ని వారిపైకే తోసి

తప్పుకుంటున్నారు. సిబ్బంది నియామకానికి రెగ్యులేటరీ కమీషన్, డిస్కాం ట్రాన్స్ కో సంస్థలను ఆదేశించాలి.

**5. రాష్ట్ర విభజన ఒప్పందాల అమలు కాకపోవడం వలన విద్యుత్ కొరత గురించి.**

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రావాల్సిన విద్యుత్ సరఫరా కావడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఉ

త్పత్తికేంద్రాలు తగినన్ని లేవు. గతంలో వినియోగించుకున్న మాదిరిగా రానున్న సంవత్సరాలలో వినాయోగించుకోవాలని

చెప్పారు. షెడ్యూల్ 12(సి) లో ఉదాహరించినవేవీ అమలు జరగడం లేదు. సెక్షన్ 92 ప్రకారం ఇవ్వాల్సిన విద్యుత్

రావడం లేదు. రానున్న 3సంవత్సరాల వరకు విద్యుత్ కొరత ప్రస్తుతం ఉన్నట్టే ఉంటుందని గౌరవ ముఖ్యమంత్రిగారు

ప్రకటిస్తున్నారు. విభజన చట్టాన్ని అమలు చేయాల్సిందిగా రెండు రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించాలని రెగ్యులేటరీ

కమీషన్‌ను కోరుతున్నాను. చట్టంలో ఉన్న ప్రకారం రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం నిర్మించి ఇస్తానన్న 4000 మెగావాట్ల

ప్రాజెక్టుకు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించాలి.

**6. పంపుసెట్ల కింద వేసిన పంటల నష్టపరిహారం చెల్లించుట గురించి.**

విద్యుత్ సంస్థలు మరియు ప్రభుత్వం ముందు సరఫరా పరిస్థితిని ప్రకటించక పోవడంతో రైతులు పంటలు వేసి

నష్టపోతున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా పూర్తిగా నష్టలలో కూరుక పోతుంది. అందువలన పంటల నష్టాన్ని రెవిన్యూ

అధికారులతో పంచనామా చేయించి ప్రభుత్వం కానీ, విద్యుత్‌సంస్థ కానీ పరిహారం చెల్లించే విధంగా ఆదేశాలు

ఇవ్వగలరు.

**7. పంపుసెట్లకు ట్రాన్స్‌ఫార్మర్‌లకు కెపాసిటర్స్ బిగించక పోవటం**

గతంలో రెగ్యులేటరీ కమీషన్ ఆదేశించినప్పటికీ కెపాసిటర్‌లు పెట్టలేదు. కొంతమంది రైతులు కొనుగోలు

చేసి తమ ఇళ్లలోనే పెట్టుకున్నారు. డిస్కాంలు కెపాసిటర్లు పెట్టినట్లు రెగ్యులేటరీ కమీషన్‌కు తెలియపరుస్తున్నారు.

వాస్తవాలను రెగ్యులేటరీ కమీషన్ ఒక విచారణాదికారిని నియమించి స్వయంగా తెలుసుకోవాలని కోరుతున్నాం.

కెపాసిటర్లు పెట్టడం వల్ల కనీసం 10శాతం విద్యుత్ ఆదా అవుతుంది.

**8. విద్యుత్ షాక్‌వలన మరణించిన వారికి పరిహారం చెల్లించకపోవటం.**

విద్యుత్ షాక్ వల్ల మరణించిన వారలో చాలా మందికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. విచారణ పేరుతో సంవత్సరాల

తరబడి కాలయాపన చేస్తున్నారు. చనిపోయిన కొంతమందికి కేసుకూడా రిజిస్టర్ చేయలేదు. ఈ విషయాలు విచారణ

సందర్భంగా మీ దృష్టికి తెస్తాను.

విద్యుత్‌సంస్థల నిర్వహణ సమీక్షకు కనీసం మండల స్థాయికమిటీని వేయాలి. రాష్ట్రస్థాయిలో అఖిల పక్షకమిటీ

వేయాలి. ఇందుకు ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతున్నాం.

పై అంశాలతో పాటు మరికొన్న అంశాలను మీ ముందు ప్రత్యక్షంగా చెప్పదలచుకున్నాను కావునా అవకాశం

ఇవ్వగలరని కోరుచున్నాను.

ఇట్లు

తమ విధేయుడు

(సంతకం)

**(బొంతల చంద్రారెడ్డి)**

**కార్యదర్శి, తెలంగాణ రైతుసంఘం**

సెల్ నెం.9490098005

ఫాక్స్ : 040-27646580

తేది: 05.03.2015

హైదరాబాద్.